# త్యాగశీలివమ్మా మహిళా

-తాటికోల పద్మావతి

హాస్పటల్లో చేరి పదిహేను రోజులైంది జానకి. దగ్గు, జ్వరంతో బాధపడుతున్నది. ఇంట్లో ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. మంచంలో ఉన్న అత్తగారికి సేవలు చేయాలంటే చాలా కష్టంగా ఉంది కోడలుకి. మీ అమ్మగారిని తీసుకుని వెళ్ళి ఏ గవర్నమెంటు హాస్పిటల్‌లోనో చేర్పించండి. ఇక్కడుంచుకొని సేవలు చేయటం నా వల్ల కాదని గట్టిగా చెప్పడంతో ప్రసాదు తల్లిని హాస్పటల్‌కి తీసుకెళ్ళాడు. రెండు రోజుల్లో తగ్గిపోతుందనుకొని మమత నర్సింగ్ హోమ్‌కి తీసుకెళ్ళాడు. డాక్టర్లు ఆమెని చూసి వెంటనే ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు తీయాలంటూ చెప్పారు. వాటన్నిటికి మూడువేల దాకా ఖర్చయినాయి. జబ్బు నిర్ధారించి మందులు వాడి, కొంచెం కోలుకొనే వరకూ హాస్పటల్లోనే ఉండాలన్నారు. డాక్టరు అంత గట్టిగా చెప్పాక కాదనలేక సరేనంటూ జానకమ్మను హాస్పటల్లో చేర్పించి ఇంటికి వచ్చాడు.

"అత్తగార్ని హాస్పటల్‌లో చేరుస్తున్నందుకు, ఆమె ఇంట్లో లేకపోతే మహా స్వేచ్ఛగా ఉంది నాగమణికి. దగ్గుతూ, మూలుగుతూ మంచంలో పడివుంటే, అసహ్యించుకొనేది. మందులు, మంచినీళ్ళు అందించాల్సి వచ్చేది. అర్ధరాత్రి వేళ మంచి నిద్రట్లో ఉంటే బాత్‌రూమ్‌కి తీసుకువెళ్ళమని లేపేది. ఇవాల్టి నుంచి ఆ పీడ వదిలినందుకు సంతోషంగా ఉంది. తను రోజూ ఎక్కడికైనా వెళ్ళొచ్చు. ఏ టైముకి వచ్చినా అడిగేవాళ్ళు లేరు. భర్త తను ఎంత చెబితే అంత వినాలి. లేకపోతే ఆరోజు ఇంట్లో సాధింపులూ, ఎడమొహం, పెడమొహాలు, అలకలు, భోజనాలు మానేదం. ఒక చిన్నపాటి యుద్ధం జరగాల్సిందే.

నాగమణికి ఎంతసేపటికీ తన భర్త సంపాదన ముఖ్యం. జీతం డబ్బులు పొదుపుగా వాడుకోవడం లేదు. ప్రతినెలా పిల్లలకి మంచి మంచి డ్రెస్‌లు కొంటోంది. కొత్త రకం చీరలు మార్కెట్‌లోకి వస్తే కొనకుండా వదలదు. ఇప్పుడింత ఖర్చుపెట్టి కొనకపోతే ఏమైందంటే, డబ్బు సంపాదించుకొనేదెందుకు సుఖపడటానికి కాదా అంటుంది.

ప్రసాదు సాయంత్రం వరకూ హాస్పిటల్లోనే ఉన్నాడు. అన్ని టెస్టులు చేయించి తల్లిని అక్కడే చేర్పించాడు. మందులు కొనిచ్చాడు. సిస్టర్ వచ్చి ఎలా వేయాలో చెప్పి వెళ్ళింది. పేషెంటు దగ్గర ఎవరో ఒకరు తోడుండాలన్నాడు. ఉద్యోగం మానేసి తను ఉండాలంటే కష్టం. నాగమణికి అత్తగారంటేనే సరిపడదు. అలాంటిది హాస్పిటల్లో ఉండమంటే ఉండదు. సాయంత్రం వరకూ అక్కడే ఉండి ఇంటికి వెళ్ళి భోజనం చేసి వస్తానని బయలుదేరాడు.

"ఉదయమనగా వెళ్ళారు. ఇప్పుడా రావడం"

## ఋతురాణి

పచ్చని ప్రకృతి చీరపై/అల్లికలై పూలు విరబూస్తే
ఆకాశం అడ్డు తెరలు తొలగించి
వసంతుడి దృష్టిని సుగమం చేస్తుంది
సుగంధాన్ని వింజామరకు అద్దుకొని
పిల్లతెమ్మెర మెల్లగా కదలుతుంటే
కమ్మదనాన్ని కంఠాన రాచుకొని
కోకిల కూని రాగాలు తీస్తుంది
వేపకాయల జూకాలతో
మందహాసాల మావి చిగుళ్ళతో
అరుదెంచిన ఆమనిని చూచి
భ్రమరాలు బృందగానము చేస్తున్నాయి
కోవెలలోని గీతాలాపనను
గ్రహాలు గమనించి తల ఊపుతుంటే
భవిష్యత్తుకు బాటేసే బ్రాహ్మణుడు
నవ వత్సర ఆశల పల్లకిని
లోకానికందిస్తున్నాడు
చిటారు కొమ్మల్లో చోటు చూసుకొని
సంపాదన సంరక్షణ కోసం
సైనికులై తేనెటీగలు పోరాడుతుంటే
కళ్ళకు పొగ బాణాలు చిమ్మి
దొంగ బోయ దోచుకు పోతున్నాడు
కానీ... కంప్యూటర్లకే కాలాన్ని తగలేస్తూ
రమణీయత నెరుగని/నేటి మానవ నైజాన్ని చూచి
ఖిన్న వదనంతో ఋతురాణి
వచ్చే కాలాన్ని గణిస్తుంది.

-పూట్ల భద్రయ్య

అంది నాగమణి.

"అమ్మని హాస్పటల్లో చేర్పించాను. స్కానింగ్ తీయించి జాయిన్ చేశాను. తోడుగా అక్కడే ఉండవలసి వచ్చింది.

గవర్నమెంటు హాస్పటల్లోనేనా! మందులవి వాళ్ళు ఉచితంగా ఇస్తారుగాదా? 'మమతా నర్సింగ్ హోమ్‌లో చేర్పించాను. అన్ని ఖర్చులు కలిసి ఈ ఒక్కరోజుకే మూడువేలయినాయి. కొన్నాళ్ళు అక్కడే ఉండాలన్నారు. నాలుగు రోజులు సాయంగా ఉండగలవా. నేనుంటే ఆఫీసుకు సెలవు పెట్టాలి. అసలే ఇపుడు నెలాఖరు వర్కు చాలా ఎక్కువ ఉంది.

"అంత డబ్బు ఖర్చుపెట్టి ప్రైవేటు హాస్పటల్లో చేర్పించారా. మనవేమన్నా లక్షాదికారుల మనుకొన్నారా. పెద్ద వయసన్నాక ఆ మాత్రం జబ్బులు రాకుండా ఉంటాయా? ఇంత మాత్రానికే నర్సింగ్ హోమ్‌లో చేర్పించి వేలకు వేలు ఖర్చుపెట్టకపోతే గవర్నమెంట్ హాస్పటల్‌లో చేర్పించమని చెప్పానుగదా. మీరెందుకిలా చేశారు. డబ్బులేదు లేదంటూనే ఉంటారు. మీ అమ్మ దగ్గరకొచ్చేసరికి ఎక్కడి నుంచి వస్తాయో!

మణీ! ఏమిటా మాటలు. ఆమె ఎవరనుకొన్నావు. నా తల్లి! నా తల్లి కోసం నేను ఖర్చుపెట్టటం తప్పా. మీకే లోటు చేశాను. మీరడిగినవన్నీ ఇస్తూనే ఉన్నానుగా. పెద్దది. జబ్బుతో మంచాన పడితే చూస్తూ ఊరుకోమంటావా. వైద్యం చేయించాల్సిన బాధ్యత నాకు లేదు.

పెద్ద కొడుక్కి మీ ఒక్కరికేనా బాధ్యత. మీ తమ్ముడు హైదరాబాద్‌లో ఉన్నాడుగా పిలిపించండి. అక్కడికి తీసుకెళ్ళి నయం చేయిస్తాడు. మీకు ముందే చెబుతున్నాను. హాస్పటల్ నుంచి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను ఇంటికి తీసుకురావటానికి వీల్లేదు. అటునుంచి అటే మీ తమ్ముడిని తీసుకువెళ్ళమని చెప్పండి.

ఇంటికి వచ్చాక కొంచెం కులాసా చిక్కాక అలాగే పంపిద్దాంలే. మన దగ్గర ఉన్నప్పుడు చూడాల్సిన బాధ్యత మనదే.

మీరెన్నయినా చెప్పండి. ఆ హాస్పటల్ వాతావరణం నాకు సరిపడదు. నేను మాత్రం హాస్పటల్‌కి వెళ్ళనని గట్టిగా చెప్పింది.

వారం రోజులు సెలవుపెట్టి ప్రసాద్ హాస్పటల్‌లో ఉంటున్నాడు. నాలుగు రోజుల్లో తగ్గుతున్నదనుకొన్న జ్వరం వారం రోజులైనా తగ్గలేదు. మందులకి చాలా

## సంఘర్షణ!

'వి(శాంత'
అని తగిలించుకుంటే
'వి(శాంతి' వుండదు!

## ఫ్లాష్!

నీకు ఓటు / రీ టైల్!
అతడికి ఓట్లు
హోల్‌సేల్!!

## చైన్ రియాక్షన్!

రైల్లో
ఆకతాయి అబ్బాయి
చైన్ లాగేడు!
కాకతాళీయంగా
వాడి తమ్ముడు
ఇంటర్వ్యూ తప్పేడు!!

## అందం

వసంతం
తేనెల పిచికారీ కొట్టినట్టు
పుప్పొడి పెదాలతో
పువ్వు నవ్వినట్టు
పిల్లగాలితో
మామిడిపిందె
కూచిపూడి చేసినట్టు
అందమైన కల!
అరుదైన కల!!

## ఉగాది

ఉగాది సభల్లో
కోయిలమ్మల మీటింగులు
కుహూకుహూ గ్రీటింగులు
వసంత సంబరాలు
దాటుతాయి అంబరాలు
కాలుష్యం నివారించు
నడవడి సవరించు!

-జి. విజయశ్రీ

## కాల మహిమ

**ఆ** కాలం ఇక రాదు
ఈ కాలం మనకొద్దు
అది వేదాల కాలం
ఇది హోదాల కాలం
అది రామా-కృష్ణుల కాలం
ఇది రమ్యకృష్ణల కాలం
అది చదువుకునే కాలం
ఇది చదువులు కొనే కాలం
అది దూరదృష్టి కాలం
ఇది దూరదర్శన్ కాలం
అది నియమాల కాలం
ఇది సినిమాల కాలం
అది దూరాలోచనల కాలం
ఇది దురాలోచనల కాలం
అది బహుసాఫీ కాలం
ఇది బెడ్ కాఫీ కాలం
అది బంగారు కాలం
ఇది కంగారు కాలం
అది బహు తీపి కాలం
ఇది బహు బీపి కాలం

## విప్లవం

**ప**చ్చని / మొలకను నేను
రాతిని సైతం
చీల్చుకొని వస్తా!
కడలిలో
ఆరని అగ్నిని నేను
ఎగసిపడే
తరంగమై వస్తా!
కొలిమిలో
కాల్తున్న కత్తిని నేను
రజనులా / నిప్పురవ్వనై వస్తా!
అక్రమాలను
అణచివైచే కలాన్ని నేను
విప్లవాన్ని
రంగరించి ఎర్రసిరానై వస్తా!

**-బొబ్బిలి జోసెఫ్**

డబ్బు ఖర్చవుతున్నది. ఆఫీసులో లోనుపెట్టి తెచ్చాడు.

జానకమ్మకు మళ్ళీ బ్లడ్ టెస్ట్ చేయించారు. రిపోర్టులో ఆమెకి టి.బి. అని తేలింది. పూర్తిగా నయం కావాలంటే మందులు వాడుతూ బలమైన ఆహారం పెట్టాలి. హాస్పటల్లో ఉండేకొద్దీ బిల్ ఎక్కువవుతున్నది.

"అత్తగారికి టి.బి. అని తెలియగానే ఇంటికి తీసుకురావద్దంది. పిల్లలు ఆమె దగ్గరికి చేరుతారు. ఇది అంటువ్యాధి. ఆమెకి సేవలు చెయ్యడం నా వల్ల కాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంటికి మాత్రం తీసుకు వస్తే నేను నా పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్ళి పోతానంది.

హైదరాబాద్‌లో ఉన్న రాఘవకి ఫోన్ చేశాడు. అసలు విషయం ఇంటికి వచ్చాక చెప్పాడు.

అమ్మని ఇన్నాళ్ళూ నా దగ్గరే ఉంచుకొన్నాను. హాస్పటల్ ఖర్చు చాలా అయింది. నాకొచ్చే జీతం ఇంటి ఖర్చులకి పిల్లల చదువులకి సరిపోవడంలేదు. నువు నాకన్నా మంచి పొజిషన్‌లో ఉన్నావు. అమ్మని నీ దగ్గర ఉంచుకొంటేనే మంచిది. రేపు ఇంటికి తీసుకువెళ్ళవచ్చున్నారు. హాస్పటల్ బిల్ కట్టి అలాగే అమ్మని అటునుంచి నీతోపాటు తీసుకువెళ్ళమన్నాడు.

"అమ్మకి ఆ హైదరాబాద్ వాతావరణం సరిపడు తుందంటావా. ఇక్కడ అలవాటైంది. కొత్తగా అక్కడ ఎడ్జస్టు కాలేదు. నీ దగ్గరుంచుకొంటేనే మంచిది. అదీగాక మీ మరదలు కొత్తగా జాబ్‌లో జాయినయింది. ఇటు పిల్లల్ని చూసుకోవాలి. అమ్మని కూడా ఇంట్లో పెట్టుకొంటే చూడటం కష్టం. కావాలంటే హాస్పటల్ ఖర్చు సగం భరిస్తాను. నువ్వే ఉంచుకోమన్నాడు.

అమ్మకి నేనెంతో నువ్వూ అంతే. నీ దగ్గరుండాలని ఆమెకి మాత్రం ఉండదా. ఎలాగైనా సరే నువ్వే తీసుకెళ్ళాలంటూ పట్టుబట్టాడు. జానకమ్మకి టి.బి. అని మాత్రం చెప్పలేదు. అసలు విషయం తెలిస్తే ఎక్కడ కాదంటాడోనని భయం వేసింది.

సాయంత్రం రాఘవ తల్లిని చూడటానికి హాస్ప టల్‌కి బయలుదేరాడు. నాగమణి గబగబా సూట్‌కేస్‌లో నాలుగు జతల బట్టలు పిల్లలవి భర్తవి కూడా సర్దేసింది. మనం ఇక్కడే ఉంటే మీ తమ్ముడు మీ అమ్మని ఇక్కడికే తీసుకొస్తాడు. మనం వెంటనే బయలుదేరి మా ఊరు వెళ్తున్నాం. మీ తమ్ముడికి ఇపుడే ఫోన్‌చేసి చెప్పండి. ఇప్పుడు గనక నా మాట వినకపోయారంటే నేనక్కడే ఉండిపోతాను. వాళ్ళు రాకముందే మనం ఇక్కడ నుంచి ఇంటికి తాళంవేసి వెళ్ళిపోవాలి.

రాఘవ హాస్పటల్‌కి వెళ్ళి తల్లిని పరామర్శించాడు. చిన్న కొడుకుని చూడగానే సగం ప్రాణం లేచి వచ్చినట్ల యింది. రిపోర్టులన్నీ తిరగేసి చూసి డాక్టర్‌తో మాట్లాడ టానికి వెళ్ళబోతుండగా సెల్ మోగింది.

నేను, భార్యా పిల్లలు అందరం అర్జంటుగా గుంటూరు వెళ్తున్నాం. మా అత్తగార్కి చాలా సీరియస్‌గా ఉందిట. రావటానికి నాలుగైదు రోజులు పట్టచ్చు. నువ్వు అమ్మని అటునుంచే హైదరాబాద్ తీసుకెళ్ళు. తిరిగి వచ్చాక ఫోన్ చేస్తానంటూ కట్ చేశాడు. పచ్చివెలక్కాయ గొంతులో పడ్డట్లయిం.

డాక్టర్‌ని కలిశాక తల్లికి టి.బి. అని తెలిసింది. ఇంతవరకూ ఆ విషయం ప్రసాదు తనతో చెప్పకుండా దాచిపెట్టాడని తెలిసింది. అందుకే తల్లిని తన వెంట తీసుకెళ్ళమని బలవంతం చేస్తున్నాడు. అమ్మని చూసుకోవాలంటే ఇంట్లో ఎవరో ఒకరు ఉండి తీరాలి. సరళ జాబ్‌కెళితే ఎవరు చూస్తారు. ఇలాంటి జబ్బున్న వాళ్ళని ఇంట్లో ఉంచుకొంటే, మిగతా వాళ్ళకి కూడా సోకే ప్రమాదం ఉంది. సరళ అసలే భయస్తురాలు. ఇలాంటి పరిస్థితులో అమ్మని తీసుకురావటానికి ఎటువంటి పరిస్థితుల్లోను ఒప్పుకోదు.

బిల్ రెడీ చేయండి! ఆటో పిలుచువస్తానంటూ వెళ్ళిన రాఘవ ఎంతకీ రాలేదు. సాయంత్రందాకా ఎదురు చూసింది జానకమ్మ. బిల్లు పదివేలు కట్టి మీరు ఇంటికి వెళ్ళిపోవచ్చన్నాడు డాక్టరు. అబ్బాయి రాలేదని చెప్పింది. తెల్లవారినా హాస్పటల్‌కి ఎవరూ రాలేదు. ఇంకా వస్తారనుకొంటూ ఎదురు చూస్తున్నది. ప్రసాదు కూడా రాలేదు. తనని ఇక్కడ హాస్పటల్లో వదిలేసి ఏమైనట్లు.

గంట గంటకి వచ్చి డాక్టర్లు జానకమ్మను అడుగుతున్నారు.

జానకమ్మకు దుఃఖం ఆగటంలేదు. తనని వదిలించుకోవటానికి చూస్తున్నారా. తన కొడుకులు అలాంటి వాళ్ళు కాదు. వాళ్ళ మీద పూర్తి నమ్మకం ఉంది.

రెండు నెలల తర్వాత అమ్మకి ఎలా ఉందంటూ ఫోన్ చేశాడు ప్రసాద్ రాఘవకి. అమ్మకి ఎలా ఉండటం ఏమిటి? అమ్మని నేను హైదరాబాద్ తీసుకు రాలేదు. నాలుగైదు రోజుల తర్వాత నువ్వే వచ్చి తీసుకువెళతావని, అప్పటివరకు అక్కడే ఉండమని చెప్పి వచ్చాను, అమ్మని నువ్వు తీసుకురాలేదా? ఇంకా నీ దగ్గరే ఉండి ఉంటుందనుకొన్నాను.

# క్షమ

క్షమ / క్షయమయిపోతోంది ప్రభూ...
నువ్ పుట్టిన గడ్డ / నెత్తుటి గడ్డవుతోంది
నువ్ ప్రవచించిన శాంతి
ఉత్త భ్రాంతిగా మిగులుతోంది
"క్షమించు తండ్రీ...
వాళ్ళేం చేస్తున్నారో వాళ్ళకే తెలీదం"టూ
శిలువతో బాటు / పావుల్నీ మోసిన ఏసూ...
చూస్తున్నావా?! చూడు ప్రభూ...
నువ్ బోధించిన / క్షమ-కారుణ్యాల్ని
కర్కశంగా ఖూనీచేసి / కక్ష-కార్పణ్యాల్ని
ఎంత ఆబగా కావలించుకొంటున్నాయో!
నీ మాటలకే విలువలేదు గానీ/ఈ విశ్వమంతా
నీ జన్మదిన వేడుకలకేం/కొదువలేదు ప్రభూ...
హాప్పీ... హాప్పీ క్రిస్మస్ అంటూనే
ప్రేమాభిమానాల గొంతుకలు కోస్తాం...
ఆత్మీయత, ఆప్యాయతల
గుండెల్లో తూటాలు దింపుతాం...
ఎంతో నాగరికమైందంటున్న
ఇరవై ఒకటో శతాబ్దిలో
పయనిస్తూ... మరెంతో అనాగరికంగా
మనిషికి - మానవత్వానికీ
శిలువ వేస్తూనే ఉంటాం
దయకి గోతులు తవ్వుతూనే ఉంటాం
శాంతికి సమాధులు కడుతూనే ఉంటాం.
అయినా.../ దయాళూ.../ఇంకా... నువ్ మానవాళి
తప్పులన్నీ క్షమిస్తూనే ఉన్నావ్
నీ జన్మదినాన / ఓ విజ్ఞప్తి తండ్రీ...
మా మానవ మస్తిష్కాల్లోంచి/ కక్ష-కార్పణ్యం
అసూయ-ద్వేషాల్నీ/భూమ్మీద వేళ్ళూనుకుపోతున్న
ఉగ్రవాదాన్నీ... / సమూలంగా చెరిపేసి
మా గుండెల్నిండా... / ప్రేమాభిమానాల్నీ
మమతానురాగాల్నీ/ ఆత్మీయతా, ఆప్యాయతల్నీ
దయ-క్షమ-కారుణ్యాల్నీ
ఈ విశ్వమంతటా... సంతోషాన్నీ
నింపు ప్రభూ... / అప్పుడే నీ జన్మదినం
ఆనందోత్సాహాలతో అలరారే
నిజమైన / హాప్పీ... హాప్పీ క్రిస్మస్
మెర్రీ... మెర్రీ... క్రిస్మస్

-శ్రీనివాసరాజు

"నీ దగ్గరుంచుకోమని చెప్పాను గదా? నువ్వు తీసుకెళ్ళి ఉంటావనుకొన్నాను. నేను మళ్ళీ హాస్పటల్‌కి వెళ్ళనేలేదు. ఇన్నాళ్ళూ అమ్మ అక్కడెందుకుంటుం దంటూ వెంటనే హాస్పటల్‌కి బయలుదేరి వెళ్ళాడు. అక్కడ వాకబు చేస్తే ఎవరో వచ్చి బిల్‌కటి తీసుకు వెళ్ళిపోయారని తెలిసింది.

"ఏమైనట్లు! అమ్మని ఎవరు తీసుకువెళ్ళారు. ఆశ్చర్యంగా ఉంది. రాఘవ దగ్గరికి వెళ్ళలేదు. ఎవరు తీసికెళ్ళి ఉంటారు. అయ్యో ఎంత పని జరిగింది. అమ్మ ఎక్కడున్నట్లు. తెలిసిన బంధువుల ఇంటికి అందరికీ ఫోన్ చేసి కనుక్కొన్నాడు. లాభంలేదు. ఎక్కడ వెతికినా కనిపించలేదు. రాఘవకి ఫోన్‌చేసి చెప్పాడు. ఎక్కడైనా ఆశ్రమంలో చేరిందేమోనని దగ్గరున్న ఆశ్రమాలన్ని వెతికారు. ఎక్కడా కనిపించలేదు. నువ్వు తీసికెళ్ళి ఉంటావంటే నువ్వు తీసికెళ్ళి ఉంటావని ఇద్దరూ వాదించుకొన్నారు. అసలు ఇదంతా నీ మూలంగానే జరిగింది. నాగమణితో అమ్మని ఇంట్లో ఉండనీయకుండా చేశావు. ఎక్కడ ఆమె ఇంటికి వస్తే ఆ రోగం నీకు అంటుకుంటుందని భయపడ్డావు.

## పిడికెడు మనసు

**చి**న్ని చిన్ని ఆశల ఊయలలో విశ్రమిస్తుంది
పగటి కలల లోయలలో
పిల్లి మొగ్గలేస్తుంది
వయసు పొద్దువాలే వేళ
బాల్య స్మృతులతో క్రీడిస్తుంది
సమస్యల సూరీడు వెంటాడుతుంటే
తోడొచ్చే నీడవుతుంది.
నేనున్నానన్న విశ్వాసమిస్తే
ఆకాశమంత ఎదుగుతుంది
నమ్మకాలు వమ్మయినపుడు
అగాథాల్లోకి జారుతుంది
ఎదురయ్యే ప్రతి ఎదకీ అంకితమౌతుంది
బంధాలు పటాపంచలౌతుంటే
వెర్రి మొహం వేస్తుంది
బ్రతుకు బాటని నిర్దేశించే
"పిడికెడు మనసు"...
భాషలేని భావాల కౌగిలిలో బందీ...!
నెరవేరని కోర్కెల చెరసాలలో ఖైదీ...!

**-పి. మణికుమారి**

పట్టెడన్నం వండిపెట్టడానికి బాధపడ్డావు. చిన్నప్పుడు మమ్మల్ని కళ్ళల్లో పెట్టుకొని పెంచింది. అలాంటి అమ్మని హాస్పటల్లో వదిలేసి వచ్చినందుకు సిగ్గుగా ఉంది. నేను కొడుకునేనా అనిపిస్తున్నది. రెక్కలు అలసిపోయి ఉన్న ఆమెకి విశ్రాంతినివ్వాల్సిందిపోయి అనారోగ్యంతో ఉంటే పట్టించుకోకుండా వదిలేశాం. దేవుడు కూడా మనల్ని క్షమించడు!

జానకమ్మ ఆచూకీ అంటుబట్టలేదు. ప్రతిరోజూ పేపర్లో గుర్తుతెలియని వ్యక్తులు చనిపోయారంటూ వార్తలు వస్తున్నాయి. ఎక్కడో ఒకచోట జానకమ్మ మృతిచెంది ఉండవచ్చని భావించారు.

కాలం ఐదేళ్ళు ముందుకు నడిచింది. ఉద్యోగం పిల్లలు చదువులు సమస్యలు అప్పులు... ఇవన్నీ కాలంలో ఒక భాగం. మానసిక ఒత్తిడికి లోనై ప్రసాద్ భార్య ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. ఈ మధ్య వెన్నునొప్పి బాగా వస్తున్నది. ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేదు. రెండు కిడ్నీలు పాడైపోయినాయి. ఎక్కువ కాలం బతకటం కష్టం అన్నారు. ఎవరైనా కిడ్నీ దాతలు ఉన్నారేమోనని ప్రకటన ఇచ్చారు. ఆరోగ్యం గురించి నాగమణి దిగులు పెట్టుకొంది. రాఘవని సాయం చేయమంటే ఆపరేషన్ ఖర్చులకి కొంత డబ్బు సాయం చేస్తానన్నాడు. నాగమణికి కిడ్నీ ఇచ్చేవాళ్ళుంటే ఆపరేషన్ చేయించాలనుకొన్నాడు.

ప్రసాద్ స్నేహితుడు నర్సింగ్ హోమ్‌లో డాక్టర్‌ని పరిచయం చేశాడు. ఎవరైనా కిడ్నీ ఇచ్చే దాతలు ముందుకు వస్తే ఆపరేషన్ చేస్తానని మాట ఇచ్చాడు. వారం రోజులకే ఒక దాత ముందుకు వచ్చారు. నీకు ఆపరేషన్ అయ్యేవరకూ ఈ విషయం తెలియనివ్వద్దని మాట తీసుకున్నారు. రెండు రోజులో ఆపరేషన్‌కి సిద్ధం చేశారు. ఆపరేషన్ పూర్తయింది. సక్సెస్ అయింది. కోలుకోవటానికి పది పదిహేను రోజులు పడు తుందన్నారు.

"ఆ కిడ్నీ ఇచ్చిన దాతను చూడాలన్నాడు ప్రసాద్. పాతికేళ్ళ యువకుడు వచ్చి ఎదురుగా నిలబడ్డాడు.

"నువ్వేనా కిడ్నీ ఇచ్చింది అడిగాడు ప్రసాదు. నేనివ్వలేదు. మా అమ్మ ఇచ్చింది అన్నాడు. మీ అమ్మ. ఆడమనిషయినా నా భార్య ప్రాణాలు నిలబెట్టింది. లేకపోతే నేనూ, నా పిల్లలు అనాథలయ్యేవాళ్ళం. నేను ఆమెని వెంటనే చూడాలి. మా పాలిటి దేవత ఆమె. నా ఇంటి దీపం ఆరిపోకుండా వెలిగింది. ఎన్ని జన్మలెత్తినా ఆమె రుణం తీర్చుకోలేము. వెంటనే

చూడాలన్నాడు.

ఆమె ఇక్కడికి రాలేని స్థితిలో ఉంది. ఆమెని చూడాలంటే మీరే మా ఇంటికి రమ్మంటూ అడ్రస్ ఇచ్చాడు.

నాగమణి హాస్పటల్ నుంచి ఇంటికి వచ్చింది. ఇంకా కొన్నాళ్ళపాటు ఇంట్లోనే రెస్ట్ తీసుకోవాలన్నారు. ప్రసాదే ఇంటి పనులన్నీ చేస్తున్నాడు. ఆ కిడ్నీ దాత ఎవరో చూడాలని ప్రసాదు మనసు పురుగులా తొలిచేస్తున్నది, ఎలాగైనా రేపు తప్పకుండా వెళ్ళాలను కొన్నాడు.

ప్రసాద్‌తో పాటు తన స్నేహితుడిని కూడా వెంటబెట్టుకెళ్ళాడు.

"అమ్మా ఈ పళ్ళరసం తాగమంటూ ఆమెని పట్టుకొని మెల్లగా గ్లాసుతో రసం తాగిస్తున్నాడు. ఆ గొంతు నిన్న మొన్న ఎక్కడిదో విన్నదిలా ఉందను కొన్నాడు ప్రసాద్.

"రేపో మాపో పోయేదాన్ని నాకెందుకివన్నీ. చదువుకొనే పిల్లలున్నారు, వాళ్ళకివ్వు. కాస్తంత శక్తయినా వస్తుంది.

మన ఆయుషు తీరేవరకూ బ్రతకాలి. అప్పటిదాకా మన ప్రాణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనదే. నువ్వింకా పదేళ్ళపాటు బ్రతకాలి. మా పిల్లలకు కథలు చెప్పాలి. వాళ్ళు బామ్మతో గడిపిన జీవితాన్ని మళ్ళీ వాళ్ళ పిల్లలకు కూడా అనుభవాలుగా నేర్పాలి. మా కోసమైనా ఈ పండ్ల రసం తాగాల్సిందేనంటూ పట్టుబట్టి తాగించాడు శ్రీధర్!

శాంతా అమ్మకి చీర మార్చి వేరే చీర కట్టి పడుకోబెట్టమని చెప్పి బయటికి వచ్చాడు. వరండాలో నిలబడిన వ్యక్తుల్ని చూసి రండి కూర్చోమంటూ కుర్చీలు వేసి తను కూర్చున్నాడు.

"మీ అమ్మగారి ఆరోగ్యం ఎలా ఉంద"ంటూ పలుకరించాడు ప్రసాద్.

"పెద్ద వయసుగదా. కొంచెం కోలుకోవటానికి టైమ్ పడుతుంది. ఏం తీసుకొంటారు– కాఫీనా, టీనా. ఇప్పుడే వస్తానంటూ లోపలికి వెళ్ళాడు. ఐదు నిమిషాల్లో రెండు కప్పుల కాఫీతో తిరిగి వచ్చాడు.

'నేను మీ అమ్మగార్ని ఒకసారి చూడొచ్చా' అనగానే, 'రండి లోపలికి' అంటూ గదిలోకి తీసు కెళ్ళాడు. అక్కడ మంచం మీద పడుకొని ఉంది. వళ్ళంతా శుభ్రంచేసి ఉతికిన చీర కట్టారు. ఒక పక్కగా టేబుల్ మీద మందులు, పళ్ళు ఉన్నాయి. ఆ మంచం చుట్టూ తెల్లని దోమతెర వేశారు.

ఈవిడే మా అమ్మగారంటూ మంచం మీద వ్యక్తిని చూపించగానే ప్రసాద్‌కి కళ్ళు తిరిగినట్లయినాయి. నోట మాట రాలేదు. తూలి పడబోతుంటే మెల్లగా పట్టుకొని తీసుకొని కుర్చీలో కుర్చీ పెట్టి మంచినీళ్ళు ఇచ్చి, గాలి రావటానికి ఫ్యాన్ వేశారు. ఆ షాక్ నుంచి తేరుకోవటానికి దాదాపు పది నిమిషాల దాకా పట్టింది.

"ఆవిడ.. ఆవిడ మా అమ్మ. ఇక్కడకెలా వచ్చింది. నిజం చెప్పండి" అంటూ ధారాపాతంగా కారుతున్న

## 'సినిమా' నానీలు

పాత సినిమాలు
"న భూతో న భవిష్యతి"
ఇప్పుడు
న "బూతో" న భవిష్యతి!?

చలనచిత్రాలు / తీసేవారికి
పరిశ్రమ! / చూచేవారికే శ్రమ!?

సినీమాల్లో / కొన్ని దృశ్యాలే "కంటికింపు"!
మరెన్నో / "కంట"కింపే!?

పాత చిత్రాలు
షడ్రసోపేత భోజనం!
ఇప్పటివి
ఫాస్ట్ ఫుడ్స్!?

సినీతారలపై / పుకార్ల "షి"కార్లు!
పొగరాదుగా మరి / నిప్పులేనిదే?!

వయస్సు పైబడిన / సినీ హీరోలా?
సూపర్‌స్టార్లే!?
వి"చిత్ర"సీమ

సినిమా ఇతివృత్తం / ఫ్యాక్షనిజం!
కథా నాయకునిది
సోషలిజం!!

యువతే సినిమాలకు
రాజపోషకులు!
జయాపజయాలకూ
కారకులే!?

నటీనటులకు
పారితోషికం "కోట్లు"
పెట్టుబడి కోసం
నిర్మాతల "పాట్లు"!

–ముగడ రామకృష్ణ

## నల్లబంగారం

ఆ క్షణాలు గడిస్తే చాలు
ఆ రోజు గండం గడిచినట్టే
దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా
బ్రతుకీడుస్తున్న బడుగుజీవి
దారిద్ర్యం అతనిచేత
ఆ పని చేయిస్తుంది
ప్రతీ క్షణం ప్రాణగండం
బయటపడితే గట్టి పిండం
మృత్యువుకు భయపడడు
క్రమశిక్షణ గల సైనికుడు
సోమరితనాన్ని దరిచేరనీయడు
సాహసమే ఊపిరిగా చేసుకుంటాడు
'శ్రమయేవ జయతే'గా భావిస్తాడు
నాగరాజు తలపై మణిలా
నెత్తిన పరికరం అమర్చుకుంటాడు
ఒడిఒడిగా అడుగులేస్తాడు
పనినే దైవంగా భావిస్తాడు
నల్లబంగారాన్ని వెలికి తీస్తాడు
యోధాన యోధుడుగా రాణిస్తాడు
కానరాని కాలసర్పాలు
ఏ క్షణంలోనైనా కాటేయొచ్చు
హఠాత్తుగా జలప్రళయం చుట్టేయొచ్చు
మిన్ను విరిగి భూస్థాపితం చేసేయొచ్చు
మరణ మృదంగం
నరాల్ని పిండేయొచ్చు
గరళం మింగిన శివుడిలా
సజీవుడిగా బయటపడటమే
బ్రహ్మప్రళయం కావొచ్చు
కళ్ళెదుటే సాటి కార్మికుల ప్రాణాలు
గాలిలో కలిసిపోవొచ్చు
బ్రతుకు పోరాటంలో
రాజీపడని నిత్య శ్రామికుడతడే
నిజంగానే అతడు 'నల్లబంగారం'!

—గాదిరాజు రంగరాజు

కన్నీళ్ళు తుడుచుకుంటూ అడిగాడు ప్రసాద్.

"ఒకసారి హాస్పిటల్‌కి వెళితే అక్కడ కనిపించింది. ఆమెని హాస్పటల్లో చేర్పించిన కొడుకులు బిల్లు కట్టకుండా వదిలేసి వెళ్ళిపోయారని తెలిసింది. పోలీసు రిపోర్ట్ ఇస్తానంటే ఆమే వద్దంది. ఎక్కడికైనా అనాథాశ్రమానికి వెళతానని బయలుదేరింది. చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకున్న నేను ఆమెలో నా తల్లిని చూశాను. వెంటనే హాస్పటల్ బిల్లు కట్టి ఆమెని నాతోపాటు తీసుకొచ్చాను. అప్పటికే నేనామెను నా కన్న తల్లిలాగా చూసుకొంటున్నాను. నా పిల్లలకు బామ్మగా దగ్గర కూర్చుని మంచి మంచి కథలు చెప్పి వాళ్ళ మనోవికాసాన్ని పెంచేది. నా భార్యకు అత్తగారిలా కాకుండానే అమ్మలాగానే ఇంట్లో పనులన్నీ చేసేది. మా కుటుంబంలో ఒకటై మమ్మల్ని తన కుటుంబంగానే భావించింది. ఇంతవరకు ఏనాడు ఆమె వివరాలు చెప్పలేదు. పేపర్‌లో పడినవి చదివి వెంటనే తన కిడ్నీ ఇవ్వాలని పట్టుబట్టింది. చనిపోయే ముందు ఒక మంచి పని చేసిపోవాలని తన కోరిక వెల్లడించింది. కాదనలేక తప్పనిసరిగా ఇలా చేయవలసి వచ్చిందని జరిగినదంతా పూసగుచ్చినట్టు చెప్పాడు శ్రీధర్.

ఆమె ఎవరో కాదు, నా కన్న తల్లి. ఆమెని వదిలించుకొన్న దౌర్భాగ్యుడిని నేనే. నే చేసిన పాపానికి నిష్కృతి లేదు. చివరికి భార్య మాటలు విని ఈ పాపానికి వడిగట్టాను. తనకి ద్రోహం చేసినా తన అవయవాన్నిచ్చి నా భార్యను బ్రతికించింది. తల్లిగాదు త్యాగమూర్తి, సహనశీలి, మాతృదేవత. ఇలాంటి దేవతకా నేను ద్రోహం చేశాను. హే భగవంతుడా. అమ్మా నన్ను క్షమిస్తావా. నేను తప్పు చేశానమ్మా. నీ రుణాన్ని తీర్చుకోలేకపోయాను. మా అమ్మని మా ఇంటికి తీసుకొని వెళతాను. అమ్మా ఇక నుంచి నన్ను దేవతలాగా చూసుకొంటానమ్మా. నిన్ను కష్టపెట్టను. నేను దుర్మార్గుడినైనా నీ మంచితనం నాలో మానవత్వాన్ని నింపింది. కన్నీళ్ళతో ప్రాధేయపడుతూ తల్లి పాదాలకు నమస్కరించాలని తాకగానే చల్లగా తగిలాయి.

అప్పటికే ఆ మాతృమూర్తి కళ్ళు మూసి చాలాసేపయింది. కన్న కొడుకుగా చివరి రుణాన్ని మాత్రం తీర్చుకొన్నాడు ప్రసాద్. మళ్ళీ జన్మంటూ వుంటే ఇలాంటి అమ్మ కడుపునే పుట్టాలని కోరుకున్నాడు. ■